హామీల అమలుకు ప్రభుత్వాన్ని నిలదీస్తా

మెట్‌పల్లి: మెప్మా భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- మెప్మా నూతన భవనం ప్రారంభం

మెట్‌పల్లి, డిసెంబర్ 3: ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయ సమీపంలో నిర్మించిన మెప్మా నూతన భవనం, ఇందిర మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. పారిశుధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలం నుంచి చేసిన అభివృద్ధి శూన్యమని, కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధికి ఈ ప్రభుత్వం ఏ మాత్రం సహకరించడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ. 50 లక్షలతో మెప్మా భవనం నిర్మించినట్లు తెలిపారు. ప్రభుత్వం అభివృద్ధికి నిధులు కేటాయించడంలో వివక్ష చూపుతున్నదని, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. చేతలు తక్కువ, కోతలు ఎక్కువ అన్నట్లుగా సంవత్సరం కాలం ఈ ప్రభుత్వ పాలన సాగిందని విమర్శించారు బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు సంబంధిత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణ ద్వారా నిర్వాహకులు ఆర్థికంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, కమిషనర్ మోహన్, కౌన్సిలర్లు బంగారుకాళ్ల కిశోర్, ఒజ్జెల బుచ్చిరెడ్డి, అంగడి పురుషోత్తం, వర లక్ష్మి, బాల్క ముత్తమ్మ, మొరపు గంగాధర్, లంక గంగాధర్, మన్నెఖాన్, డీఈఈ నాగేశ్వర్‌రావు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 3: అబద్ధాల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల విమర్శించారు. మండలంలోని వర్షకొండలో రాజ్యసభ ఎంపీ సురేశ్‌రెడ్డి మంజూరు చేసిన రూ.3 లక్షలతో చేపడుతున్న పైప్‌లైన్ షిఫ్టింగ్ పనులకు మంగళవారం ఆయన భూమిపూజ చేశారు. ఇబ్రహీంపట్నం రైతు వేదికలో 61 మంది లబ్దిదారులకు రూ.15,26,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి అని అన్నారు. ప్రజలు, రైతులు, కార్మికులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. సన్నవడ్లకు బోనస్ పేరిట రైతులను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, నాయకులు జగన్‌రావు, చిన్నారెడ్డి, స్వామి, నేమూరి సత్యనారాయణ, అల్లూరి రఘుపతిరెడ్డి, జేడీ సుమన్, తుక్కారాం, చిన్నరాజన్న, లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

జగిత్యాల, డిసెంబర్ 3: అందరి సహకారంతో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని 29వ వార్డులో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లలితా మాత సారీ సెంటర్, 41వ వార్డులో వసుధ పూజా స్టోర్, అంగడిబజార్‌లో నిర్మించిన 21 స్టాల్స్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అంగడి బజార్ నుంచి దేవిశ్రీ గార్డెన్ వరకు ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ తీశారు. దేవిశ్రీ గార్డెన్స్‌లో 164 మహిళా సంఘాలకు రూ. 2 కోట్ల 18 లక్షల బ్యాంక్ లికేజీ రుణాల

పూజా స్టోర్ ఎదుట మహిళా సంఘాల సభ్యులతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్

చెక్కులను పంపిణీ చేశారు. చిరు వ్యాపారులకు రూ. 25 లక్షల విలువైన రుణాల చెక్కులను అందజేశారు. అలాగే, 13 మహిళా సంఘాలకు, 63 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 20 లక్షల ఇందిరా మహిళా శక్తి చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు, సేఫ్టీ కిట్స్ అందజేశారు. ఉత్తమ పారిశుధ్య కార్మికులకు అవార్డు అందజేసి, శాలువాతో సన్మానించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు రూ. 9 లక్షల ప్రొసీడింగ్ కాపీ లబ్ధిదారుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, రూ. 5 కోట్లతో మహిళా డిగ్రీ కళాశాలను అభివృద్ధి చేశామని, పురాణిపేట, కొత్తవాడ స్కూల్‌లో సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు కృషి చేశామన్నారు. అలాగే, టీపీసీసీ స్పోక్స్ పర్సన్ శ్రీనివాస్‌తో కలిసి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. మున్సిపల్ కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు పంబాల రాంకుమార్, కప్పల శ్రీకాంత్, అనుమల్ల కృష్ణహరి, క్యాదాసు నవీన్, బొడ్ల జగదీష్, ధర్మరాజు, పద్మావతి పవన్, జయశ్రీ, కోలగాని ప్రేమల త-సత్యం, అల్లే గంగసాగర్, చెట్‌పల్లి సుధాకర్, మెప్మా ఏవో శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Mudrakolla Sridhar S/o. Late Mudrakolla Rajaiah (old name) H.No: 5-8-141, Gandhi Chowk, Sircilla Town,Rajanna Sircilla Dist. my and my Father surname was changed to MUDRAKOLA SRIDHAR S/o. Late. Mudrakola Rajaiah (New Name) NTK-0000

★Mudrakola Sridhar my wife Name was Mudrakolla Tanoja (old name) H.No: 5-8-141, Gandhi Chowk, Sircilla Town, Rajanna Sircilla Dist. my wife Name was changed to MUDRAKOLA TANUJA (New Name) NTK-0000

★Mudrakola Sridhar my Mother Name was Mudrakolla Durgamma (old name) H.No: 5-8-141, Gandhi Chowk, Sircilla Town, Rajanna Sircilla Dist. my mother Name was changed to MUDRAKOLA Durgamma (New Name) NTK-0000

★Sudhakar Goud Mushnam (Old Name) S/o. Bhoomaiah, H.No: 2-7-16, Sanjeevaiah Nagar, Sircilla, Rajanna Sircilla Dist. T.S have my name changed as Sudhakar Mushnam (New Name) NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మెరుగైన వైద్య సేవలందించాలి

- కలెక్టర్ సత్యప్రసాద్
- ప్రభుత్వ సామాజిక వైద్యశాల తనిఖీ

మెట్‌పల్లి, డిసెంబర్ 3: ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్యను పెంచడంతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ సత్యప్రసాద్ వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. మెట్‌పల్లి ప్రభుత్వ సామాజిక వైద్యశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఓపీ సేవలు, ఆన్‌లైన్ రిజిస్టర్లు, రోగుల వార్డులను పరిశీలించారు. సాధారణ ప్రసవాలను పెంచేందుకు గర్భిణులను ప్రోత్సహించాలని వైద్యులకు సూచించారు. రోజూ రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలని, వైద్యులు సమయపాలన పాటించాలన్నారు. శుద్ధజలం కోసం మంచినీటి ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి ఆరోగ్య వివరాలు, వైద్యులు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల భవనానికి మరమ్మతులు చేయించి రంగులు వేయించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, దవాఖాన సూపరింటెండెంట్ సాజీద్‌అహ్మద్, వైద్యుడు అమరేశ్వర్ తదితరులున్నారు.

ఆదర్శ పాఠశాల తనిఖీ

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 3: విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను జిల్లా విద్యాధికారితో కలిసి తనిఖీ చేశారు. అనంతరం వర్షకొండలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం వంటగది, డైనింగ్ హాల్‌తో పాటు ఆహార పదార్థాలను, స్టోర్ రూంను పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి రాము, ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, తదితరులున్నారు.

దివ్యాంగుల దినోత్సవం

దివ్యాంగులతో సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్, అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి, తదితరులు

జగిత్యాల, డిసెంబర్ 3: దివ్యాంగులకు అన్ని హక్కులను ప్రభుత్వమే కల్పిస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సముదాయంలో మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల చట్టాలపై అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. సదరం క్యాంపులో అదనంగా కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి నరేశ్, డీఆర్డీవో మదన్‌మోహన్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్, ఫీల్డ్ రెస్పండ్ ఆఫీసర్ కొండయ్య, దివ్యాంగుల సంఘం నాయకులు లంక దాసరి శ్రీనివాస్, గంగాధర్, జాన్సన్, సత్యనారాయణ, వ్యక్తిత్వ వికాస నిపుణుడు అజీజ్, శ్రవణ్, బాబా, అస్గర్, బాబు జాన్, భాస్కర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

థాయ్‌లాండ్‌లో తప్పిపోయిన తెలంగాణ వాసులు

జగిత్యాల కలెక్టరేట్/కోరుట్ల రూరల్, డిసెంబర్ 3: ఉపాధి కోసం థాయ్‌లాండ్ వెళ్లిన తమ భర్తల ఆచూకీ తెలుసుకోవాలని ఇద్దరు మహిళలు హైదరాబాద్‌లోని ప్రవాసీ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. జగిత్యాల జిల్లా ఆత్మకూర్‌కు చెందిన కొండ సాగర్, నిజామాబాద్ జిల్లా షెట్పల్లికి చెందిన శనిగరపు అరవింద్ థాయ్‌లాండ్ వెళ్లేందుకు ఓ ఏజెంట్‌కు రూ. 2 లక్షల చొప్పున ఇచ్చారు. గత నెల 11న ముంబై నుంచి థాయ్‌లాండ్ వెళ్లారు. అక్కడికి చేరుకున్న తర్వాత గత నెల 21 నుంచి సాగర్, అరవింద్ ఎక్కడున్నారో, వారి క్షేమ సమాచారం తెలియడం లేదని విన్నవించారు. తమ భర్తల ఆచూకీ తెలుసుకొని, మోసం చేసిన ఏజెంట్‌పై కేసు నమోదు చేయాలని సాగర్ భార్య కాశమ్మ, అరవింద్ భార్య జల ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి వెంట కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు డాక్టర్ బీఎం వినోద్‌కుమార్, భీంరెడ్డి, శ్రీనివాసరావు ఉన్నారు.

అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు

కోరుట్ల రూరల్, డిసెంబర్ 3: అఖిల భారత యాదవ మహాసభ అభివృద్ధి పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశ్‌యాదవ్ పేర్కొన్నారు. కోరుట్లలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కొంత మంది సంఘం పేరు చెప్పి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసిందన్నారు. అలాంటి వారిని యాదవులు గుర్తించి, చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ మండలాధ్యక్షుడు కొండవేణి దేవయ్య, పట్టణాధ్యక్షుడు ప్రసాద్, జిల్లా కార్యదర్శి దేవయ్య, కార్యదర్శులు రాజుయాదవ్, సంఘ సభ్యులు రాజుయాదవ్, రంజిత్, శంకర్, లింబాద్రియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

జగిత్యాల రూరల్, డిసెంబర్ 3: సారంగాపూర్ మండలానికి చెందిన విలాసాగరపు ఆదిత్యనంద్ గంజాయి విక్రయిస్తుండగా, మంగళవారం పట్టుకొని అరెస్టు చేసినట్లు జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. అతని వద్ద నుంచి గంజాయి, బైక్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇదే కేసులో నగునూర్‌కు చెందిన బొడ్డుపెల్లి రితిక్, ఇంద్రవెల్లికి చెందిన నగేశ్, హస్నాబాద్‌కు చెందిన గణేశ్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. సీఐ కృష్ణారెడ్డి, రూరల్ ఎస్ఐ సదాకర్, కానిస్టేబుళ్లు శ్రీను, గంగాధర్, మోహన్‌ను డీఎస్పీ రఘుచందర్ అభినందించారు.

రాజేంద్రప్రసాద్ జయంతి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 3: జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి భారత్ సురక్ష సమితి సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిన పెల్లి కాశీనాథం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు, నారెందుల శ్రీనివాస్, వేముల దేవరాజం, రామచంద్రం, చిట్ల గంగాధర్, ప్రసాద్‌రావు, బొందుకూరి శ్రీనివాస్, ఎడమల వెంకట్‌రెడ్డి, సిరిపురం గంగారాం, బాలన్న పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యవర్గం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 3: జిల్లా కేంద్రంలోని వివేకానంద స్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యుల జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా గంగుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఏలేటి ముత్తయ్యరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఈ అంజయ్య, రాందాస్, రమేశ్, జాయింట్ సెక్రటరీగా జ్యోతి, కోశాధికారిగా కొమురయ్య, సభ్యులుగా ప్రశాంత్, అశోక్, మరిపెల్లి కార్తీక్, రవళి, కొమురయ్య ఎన్నికయ్యారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

ధర్మపురి రూరల్, డిసెంబర్ 3: మండలంలోని నేరెళ్ల, మగ్గిడి, రాజారాం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం అదనపు కలెక్టర్ బీఎస్ లత సందర్శించారు. ఆమె వెంట తహసీల్దార్ కృష్ణ, నాయబ్ తహసీల్దార్ సుమన్, తదితరులున్నారు.

అధికారులు లేక నిలిచిన రిజిస్ట్రేషన్లు

గొల్లపల్లి, డిసెంబర్ 3: గొల్లపల్లి తహసీల్ కార్యాలయంలో మంగళవారం వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ కోసం ఐదుగురు స్లాట్ బుక్ చేసుకున్నారు. కాగా, కార్యాలయంలో తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో రిజిస్ట్రేషన్లు కాలేదు. దీంతో ప్రజలు చేసేదేమీ లేక వెనుదిరిగి పోయారు. ఈ విషయమై కార్యాలయ సిబ్బందిని అడుగగా తహసీల్దార్ లోకాయుక్తాకు హైదరాబాద్ వెళ్లినట్లు తెలిపారు. నాయబ్ తహసీల్దార్ ఎటు వెళ్లారో తెలియదని పేర్కొన్నారు.

'విజయవంతం చేయాలి'

మల్లాపూర్, డిసెంబర్ 3: ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఈ నెల 5న మల్లాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్ల బుచ్చయ్య తెలిపారు. మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ర్యాలీకి మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు పెద్ద ఎత్తున్న తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ధాన్యం కొనుగోళ్ల పరిశీలన

మెట్‌పల్లి, డిసెంబర్ 3: ధాన్యం కొనుగోలు కేంద్రంలో గన్నీ సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో ధాన్యం క్రయ, విక్రయాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి మరో 3 వేల గన్నీ సంచులను తెప్పిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. మార్కెట్ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, సూపర్‌వైజర్ హరికృష్ణ, తదితరులున్నారు.

శ్రీకాంతాచారికి ఘన నివాళి

మెట్‌పల్లి/కోరుట్ల/వెల్గటూర్/గొల్లపల్లి/కథలాపూర్/మేడిపల్లి/జగిత్యాల రూరల్, డిసెంబర్ 3: జిల్లా వ్యాప్తంగా తెలంగాణ మలి దశ ఉద్యమంలో అమరుడైన కాసోజి శ్రీకాంతాచారి వర్ధంతిని మంగళవారం విశ్వబ్రాహ్మణ, ఇతర సంఘాలు, నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా, మెట్‌పల్లిలోని స్వర్ణకార సంఘ భవనంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి, నాయకులు ఇల్లెందుల శ్రీధర్, నాంపల్లి మారుతి, కోటగిరి సంతోష్, మహేందర్, రాంబ్రహ్మం పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని శ్రీనివాసరోడ్డు కాలనీలో శ్రీకాంతాచారి చిత్రపటానికి నాయకులు రంగయ్య, భూమాచారి, రాజు, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, శంకర్, లింబాద్రి, శేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెల్గటూర్‌లో శ్రీకాంతాచారి చిత్రపటానికి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తిరుపతిచారి, నందయ్య, శ్రీధర్, భూమయ్య, కిషన్, నరసింహాచారి, భూమయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొల్లపల్లిలోని శ్రీకాంతాచారి విగ్రహానికి విశ్వబ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు బలభక్తుల కిషన్ పూలమాల వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణాధ్యక్షుడు శ్రీకోటి భూమయ్యచారి, శంకరయ్యచారి, భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం పోతారం, కథలాపూర్ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్‌పర్సన్ పులి శిరీష, కార్యదర్శి శేఖర్, నాయకులు ధర్మపురి జలేందర్, మల్లేశం, అశోక్, రామకృష్ణ పాల్గొన్నారు. భీమారం మండలం వెంకట్రావుపేటలో శ్రీకాంతాచారి చిత్రపటం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌కుమార్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు బంగారు దీపక్, నాయకులు ఎండీ నజీర్, బొడ్డు మల్లయ్య, పులి తిరుపతి, రఫీ, సురేశ్, అడ్లగట్ట రమేశ్, నాగరాజు, గుడిసెల గంగాధర్, సుద్దాల నర్సయ్య పాల్గొన్నారు. జగిత్యాలలోని అమరవీరుల స్థూపం వద్ద శ్రీకాంతాచారి చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర అధికారి ప్రతినిధి నాచుపల్లి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జనగాం రాజిరెడ్డి, రాగుల రాజు, నియోజకవర్గ కన్వీనర్ కొండ్ర ప్రేమ్, భారతపు లింగారెడ్డి, ఆరుముల్ల ఉపేందర్, గాజుల శ్రీనివాస్, మల్యాల సతీశ్ కుమార్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు

జగిత్యాల రూరల్, డిసెంబర్ 3: జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జర్నలిజం సర్టిఫికెట్ కోర్సు విద్యార్థినులు మంగళవారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీసుల విధులు, కేసుల నమోదు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకరయ్య, జర్నలిజం కోర్సు ఇన్‌చార్జి ఖాన్ జియా, ఎస్‌హెచ్‌వో జగతీయలాల్ సదాకర్, రైటర్ సైపుల్లా, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

కొడిమ్యాల, డిసెంబర్ 3: గంగారాంతాండ గ్రామానికి చెందిన భూక్యా గంగోత్రి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. గంగోత్రిని మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించి, శాలువాతో సత్కరించారు. చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ రూ. 5 వేల నగదు అందజేశారు. నాయకుడు గుగులోత్ వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు సత్కారం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 3: ఎర్దండి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మెట్‌పల్లి ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్‌ను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కో-ఆర్డినేటర్ కూన రాకేశ్, వీడీసీ సభ్యులు గుర్రాల నర్సయ్య, దేశెట్టి నడపన్న, రామస్వామి, సాన గంగారెడ్డి, గాజంగి గంగాధర్, పెద్దిరెడ్డి సాయిరెడ్డి, మెట్‌పల్లి రాజన్న, కొండయ్య, నారాయణ, గంగారాం, గొల్ల గంగారెడ్డి, కొడిమ్యాల దీపక్ రాజ్, నల్లపు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

రాయికల్, డిసెంబర్ 3: పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎనుగందుల లింగంగౌడ్ ప్రమాదవశాత్తు గాయపడి జగిత్యాల దవాఖానలో చికిత్స పొందుతుండగా, మంగళవారం జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్, కౌన్సిలర్లు కన్నాక మహేందర్, సాయికుమార్, శ్రీధర్, మహేశ్, కో ఆప్షన్ సభ్యుడు సోహైల్, నాయకులు గణేశ్, తేజ తదితరులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కోరుట్ల రూరల్, డిసెంబర్ 3: కల్లూరు శివారులోని కస్తూర్బాలో తాత్కాలిక పద్ధతిలో ఆంగ్లం బోధించడానికి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రత్యేకాధికారి సుమలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఇంగ్లీష్, బీఈడీలో మెథడాలజీ ఇంగ్లీష్ చదివిన అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 4న సాయంత్రంలోగా సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

గొల్లపల్లి, డిసెంబర్ 3: మండల కేంద్రంలోని కస్తూర్బాలో కుక్, అసిస్టెంట్ కుక్ పోస్టుల భర్తీకి అర్హత గల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో జమునా దేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుక్ పదో తరగతి, అసిస్టెంట్ కుక్ ఏడో తరగతి పాసై ఉండాలన్నారు. ఈనెల 6వ తేదీలోగా స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో స్పెషల్ ఆఫీసర్‌కు దరఖాస్తులు అప్పగించాలని కోరారు.

ఎల్వోసీ అందజేత

మెట్‌పల్లి, డిసెంబర్ 3 : మెట్‌పల్లి మండలం రాజేశ్వర్‌రావుపేటకు చెందిన సాయిదేవి అనారోగ్యంతో బాధపడుతుండగా, చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. లక్ష ఎల్వోసీ మంజూరైంది. కాగా, సాయిదేవికి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎల్వోసీ పత్రం అందజేశారు. ఆర్థిక సాయం మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు సాయిదేవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగాధర్ పాల్గొన్నారు.

విరాళం అందజేత